క్లుప్తంగా

సంస్కృత భాషా దినోత్సవం



విద్యారణ్యపురి: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ సంస్కృత భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ సంస్కృతంపై కూడా విద్యార్థులు ఆసక్తి చూపాలని కోరారు. సంస్కృత భాష రిటైర్డ్ అధ్యాపకుడు నరసింహ భట్టర్ మాట్లాడుతూ సంస్కృతం పూర్వం సార్వజనీనమైనదని గుర్తుచేశారు. కళాశాల సంస్కృత విభాగం అధిపతి డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్ గాయత్రిదేవి పాల్గొన్నారు.

తీజ్ సంబురాలు



హసన్‌పర్తి: నగరంలోని గోపాలపురంలో గురువారం రాత్రి తీజ్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తీజ్ బుట్టలతో భారీ ప్రదర్శన చేపట్టి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, నిర్వాహకులు జవహర్‌లాల్ నాయక్, రాంచందర్‌నాయక్, రాజారాం, రాజు, లడ్డు, రామెల్, కృష్ణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ బోనాల సందడి



వరంగల్: శ్రావణమాసం సందర్భంగా వరంగల్ పోచమ్మ మైదాన్ సమీపంలోని పోచమ్మ దేవాలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో శుక్రవారం బోనాలను సమర్పించారు. పోచమ్మ, దుర్గమ్మ అమ్మవార్లకు చీరె, సారెలు సమర్పించి బోనాలను నైవేద్యంగా పెట్టారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో మేకలు, గొర్రెలు, కోళ్లను బలిచ్చారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



కాశిబుగ్గ / ఖిలా వరంగల్: గ్రేటర్ వరంగల్ 35వ డివిజన్ శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు జగదీశ్వర్ మాట్లాడుతూ తన అన్న దయానంద్ జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్లు, బిర్యానీ పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ సహాయ పరీక్షల విభాగం డైరెక్టర్ నరసింహారావు, హెచ్‌ఎం శ్రావణ్‌కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు తిరుపతి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, దేవరాజు, సంపత్‌కుమార్, అంజయ్య, కవిత, జోత్స్న, నరేందర్, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



హసన్‌పర్తి: ఇటీవల తాటిచెట్టుపై నుంచి కింద పడి మరణించిన జయగిరికి చెందిన జనగాని సదానందం గౌడ్ కుటుంబానికి తెలంగాణ గౌడ సంఘం సభ్యులు ఆర్థిక సాయం చేశారు. ఈమేరకు మృతుడి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి రూ.10 వేలతో పాటు బియ్యం అందజేశారు. సంఘం అధ్యక్షుడు శ్రీపతి గోపి, నాయకులు లక్ష్మణ్‌రావు, కొత్తకొండ సుభాష్, పల్లె రాజు, వెంకటస్వామి, మార్క రవీందర్, కుమారస్వామి, సాంబరాజు, రాజు, విద్యాసాగర్, బూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హసన్‌పర్తి: నగరంలో కిట్స్ కళాశాల (1980 – 84) పూర్వ విద్యార్థుల సమ్మేళనం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక చోట కలుసుకుని గత స్మృతులను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని అధ్యాపకులను సన్మానించారు. కళాశాల చైర్మన్ కెప్టెన్ లక్ష్మీకాంతరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, కళాశాల కోశాధికారి నారాయణరెడ్డి, కళాశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అమలుకాని విభజన హామీలు

నయీంనగర్: పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు విభజన హామీలపై శ్రద్ధ పెట్టలేదని టీటీడీపీ రాష్ట్ర నాయకుడు గట్టు ప్రసాద్ బాబు విమర్శించారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రపంచం భారతదేశం వైపు చూస్తోంది



కేయూ క్యాంపస్: కేయూలో పరిపాలన భవనం ఆవరణలో రిజిస్ట్రార్ మల్లారెడ్డి, అధ్యాపకులు



విద్యారణ్యపురి: మర్కజీ హైస్కూల్‌లో..



హసన్‌పర్తి: ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు

కేయూ క్యాంపస్: ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తోందని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి అన్నారు. నేషనల్ స్పేస్ డే సందర్భంగా కేయూలోని పరిపాలన భవనం ప్రాంగణంలో ఉద్యోగులను ఉద్దేశించి ఆయన శుక్రవారం మాట్లాడారు. చంద్రయాన్ –3 విజయవంతమై ఏడాది పూర్తైన సందర్భంగా ఆ అపరూప ఘట్టాన్ని గుర్తుచేసుకోవడం మరువలేదని మధుర జ్ఞాపకం అని కొనియాడారు. విక్రమ్ సారాబాయి, సతీష్‌ధావన్, కస్తూరి రంగన్, ఏపీజే అబ్దుల్‌కలాం సేవలను వివరించారు. అంతరిక్షంలోకి పంపిన ఆర్యభట్ట, భాస్కర, రోహిణి, కల్పన రాకెట్లను ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్‌లాల్, ప్రొఫెసర్లు టి.శ్రీనివాస్, డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ మంజుల, డాక్టర్ మామిడాల ఇస్తారి, డాక్టర్ ఎల్‌పీ.రాజ్‌కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు ప్రణయ్‌కుమార్, ఎల్.రాము, డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు. కాగా రిజిస్ట్రార్, అధ్యాపకులు, ఉద్యోగులు ప్లకార్డులు, రంగురంగుల బెలూన్లు, జాతీయ జెండాలు పట్టుకుని జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు

విద్యారణ్యపురి: జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని ప్రభుత్వ మర్కజీ హైస్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం క్విజ్, వ్యాసరచన, పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయాన్ విజయవంతం, అంతరిక్ష దినోత్సవం ప్రాధాన్యతను ఉపాధ్యాయులు వివరించారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం వాసు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్, వేణుగోపాల్, కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివానీ పాఠశాలలో అంతరిక్ష దినోత్సవం

హసన్‌పర్తి: భీమారంలోని శివానీ పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివానీ విద్యాసంస్థల కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామిగౌడ్ మాట్లాడుతూ చంద్రయాన్ –3 విజయవంతాన్ని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించినట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

24 గంటల హాకథాన్ ప్రారంభం

నగరంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 24 గంటల నాసా స్పేస్ ఆఫ్ హాకథాన్ కార్యక్రమం ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం 10గంటకు ప్రారంభమైన ఈ కార్యక్రమం శనివారం ఉదయం 10గంటల వరకు కొనసాగనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిసిన వారు చండీగఢ్ యూనివర్సిటీలో జరగనున్న జాతీయ స్థాయి హాకథాన్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి, డాక్టర్ నరేందర్‌రెడ్డి, డాక్టర్ రాజారెడ్డి, ఎస్‌యూఎంవీఎస్ సంస్థ ప్రతినిధి కట్టుపల్లి సాయికిరణ్, వెంకట్‌సాయి, ఫౌండర్స్ ల్యాబ్ సంస్థ డైరెక్టర్ సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం



మాట్లాడుతున్న బొట్ల చక్రపాణి

విద్యారణ్యపురి: విద్యారంగ సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) మాజీ రాష్ట్ర నాయకుడు బొట్ల చక్రపాణి విమర్శించారు. హనుమకొండ రాంనగర్‌లోని సుందరయ్యభవన్‌లో ఎస్‌ఎఫ్‌ఐ విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులను ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని మతోన్మాద ఊబిలోకి దించుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి చుక్కయ్య మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో మార్కెట్‌లో సరుకుగా విద్య మారిందని వాపోయారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు కల్యాణ్, బాధ్యులు సూరం అనూష, ఇస్మాయిల్, పరిమళ, జస్వంత్, అరుణ్, ఈశ్వర్, మడికొండ ప్రశాంత్, హిమంత్, గణేష్, సాయి, రాహుల్, రాకేష్, వికాస్, మంజుల, రాధిక, అంజలి, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

బియ్యానికి బదులు నగదు ఇవ్వాలి



న్యూఢిల్లీలో అనుపం మిశ్రాతో సుదర్శన్

ఖిలా వరంగల్: బ్లాక్ మార్కెట్‌కు రేషన్ బియ్యం తరలిపోతున్నాయని, తెలుపు కార్డు కలిగిన వినియోగదారులకు రేషన్‌షాపుల ద్వారా బియ్యానికి బదులు నగదు బదిలీ చేయాలని సీపీఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచెర్ల సుదర్శన్ కోరారు. ఈమేరకు న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ ఆహార భద్రత, వినియోగదారుల సెక్రటేరియట్ కృషి భవనంలో వినియోగదారుల వ్యవహారాల అడిషనల్ సెక్రటరీ అనుపం మిశ్రా, డిప్యూటీ సెక్రటరీ అనిల్ మిశ్రా, జాతీయ వినియోగదారుల సమాఖ్య చైర్మన్ విఖ్యాత్, వి.శేనాయ్‌ను శుక్రవారం వేర్వేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ ప్రజాధనంతో నడుస్తున్న ప్రజాపంపిణీ వ్యవస్థ రాష్ట్రంలో పూర్తిగా పక్కదారి పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల అండతో రైస్ మిల్లు యజమానులతో డీలర్లు కుమ్మక్కై వినియోదారుల బియ్యాన్ని బ్రోకర్ల ద్వారా నేరుగా రైస్ మిల్లులకు పంపిస్తున్నారని అన్నారు. రీసైక్లింగ్ ద్వారా ఆ బియ్యాన్ని సన్నగా మార్చి బహిరంగ మార్కెట్లో కిలోకు సుమారు రూ.60 చొప్పున విక్రయిస్తున్నారని ఆరోపించారు. రక్షణ చట్టం 1986, 2019లను అనుసరించి వ్యాపారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి రాష్ట్ర స్థాయిలో సివిల్ సప్లై కమిషనర్, జిల్లాలో కలెక్టర్, మండలంలో తహసీల్దారుల అధ్యక్షతన ఆహార సలహా, ధరల నియంత్రణ, పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి ఆహార కల్తీ, తూకాల్లో మోసాలు, అధిక ధరలు లాంటి సమస్యలను అరికట్టాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



కూనంనేనికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

న్యూశాయంపేట / హన్మకొండ: తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని మున్సిపల్ కార్మికులు కోరారు. ఈమేరకు హనుమకొండలోని హరిత కాకతీయలో సీపీఐ రాష్ట్ర నిర్మాణ సమితి సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు తెలంగాణ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యేసురత్నం, ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సాంగపాణి ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బి.భిక్షపతి, జేఏసీ వ్యవస్థాపకుడు ధర్మరాజు యాదవ్, రాజారపు భాస్కర్, పి.రమేష్, రఘు, బొక్క ఇలియా, తదితరులు ఉన్నారు.

పర్యాటక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

తెలంగాణ టూరిజం కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, వయో పరిమితి 61ఏళ్లకు పెంచాలని టూరిజం ఉద్యోగులు కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాను కోరారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సాంబశివరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్యామ్, అజయ్, శ్రీనివాస్, తిరుపతి, సదానందం, రాఘవేంద్ర, కిరణ్, సతీష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తిపై చర్య తీసుకోవాలి

హన్మకొండ: దళిత మహిళ, సింగరేణి కార్మికురాలు జనగామ స్వప్నను కులం పేరుతో దూషించి, చేయి చేసుకున్న మడ్డి ఎల్లయ్యపై చర్య తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు కోరారు. ఈమేరకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి కె.నారాయణ, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందించారు.

డీఈఓకు శుభాకాంక్షలు



వరంగల్: వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన జ్ఞానేశ్వర్‌ను వరంగల్ జిల్లా టీఎన్జీఓ యూనియన్ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గజ్జల రామ్‌కిషన్, కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు రామానుజన్ జగదీశ్వర్, విద్యాశాఖ ఫోరం అధ్యక్షుడు ఎస్‌బి.శ్రీనివాస్, జిల్లా సంయుక్త కార్యదర్శి రామకృష్ణ, మహమ్మద్ యూసఫ్, విద్యాశాఖ ఫోరం నాయకులు బాబ్జి, నిరంజన్‌రెడ్డి, మానస, నాగరాజు, సృజన్, చందు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అక్రమాలపై విచారణ చేపట్టండి



కాజీపేట అర్బన్: అధికారుల అక్రమాలపై విచారణ చేపట్టాలని టీఎస్‌ఎఫ్ నాయకులు కోరారు. ఈమేరకు న్యూశాయంపేటలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ పరిశీలనకు వచ్చిన జోన్ –4 అధికారి స్వరూపరాణికి టీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జెరిపోతుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల పోస్టింగ్‌ల్లో అక్రమాలకు పాల్పడిన మాజీ ఆర్సీఓ విద్యారాణి, జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌పద్మపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజు, శ్రీను పాల్గొన్నారు.

గుర్రపు డెక్కను తొలగించాలి

వరంగల్: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న చెరువుల్లోని గుర్రపు డెక్కను తొలగించాలని చెరువుల ఆక్రమణ ఏరియాల పరిరక్షణ సొసైటీ అధ్యక్షుడు పెరుమాళ్ల లక్ష్మణ్ కోరారు. ఈమేరకు కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. చెరువుల్లో గుర్రపు డెక్క ఉండడంతో వ్యర్థాలు పేరుకుపోయి నీరు కలుషితం అవుతోందని పేర్కొన్నారు.

30న బీఆర్‌ఎస్ ప్రజాధర్నా

ఖిలా వరంగల్: ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఈనెల 30న బల్దియా కార్యాలయం ఎదుట బీఆర్‌ఎస్ పార్టీ నిర్వహించే ప్రజా ధర్నాను ప్రజలు విజయవంతం చేయాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి కోరారు. ఈమేరకు ఉర్సు ప్రతాప్‌నగర్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో విజయ్, వనం కుమార్, గౌతమ్, రంజిత్, మోహన్, సాంబయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, చంద్రకళ, వహిదా, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయంపై హర్షం

హసన్‌పర్తి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గద్దర్ పేరుతో అవార్డును ప్రకటించి, అందుకోసం మేధావుల కమిటీని ఏర్పాటు చేయడంపై బహుజన సాహిత్య అకాడమీ జిల్లా అధ్యక్షుడు గాజా గోవర్దన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఇగ్నోలో ఉపాధి, ఉద్యోగావకాశాల కోర్సులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాజు

రామన్నపేట: ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) అందించే కోర్సులతో నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఇగ్నో హైదరాబాద్ రీజినల్ సీనియర్ అసిస్టెంట్, రీజనల్ డైరెక్టర్ డాక్టర్ బొల్ల రాజు తెలిపారు. నగరంలోని ఎల్‌బీ, ఏవీవీ కళాశాలల్లో శుక్రవారం నిర్వహించిన ప్రమోషనల్ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఉత్తమ ర్యాంకింగ్‌తో బెస్ట్ ఓపెన్ యూనివర్సిటీ కేటగిరీలో ఇగ్నో మొదటి ర్యాంకులో నిలిచిందని గుర్తుచేశారు. ఇగ్నో జులై –2024 సెషన్‌కు సంబంధించిన వివిధ మాస్టర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా, సర్టిఫికెట్ ప్రోగ్రాంల దరఖాస్తుల సమర్పణకు ఈనెల 31వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఎస్టీ, ఎస్సీ విద్యార్థులకు డిగ్రీ కోర్సుల్లో ఫీజు రాయితీ ఉంటుందని అన్నారు. పూర్తి వివరాలకు www.ignou.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు. కార్యక్రమంలో ఎల్‌బీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్‌రావు, కోఆర్డినేటర్ డాక్టర్ రాజేందర్‌రెడ్డి, రమణారెడ్డి, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



కార్పొరేషన్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

వరంగల్: వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని హార్టికల్చర్ కార్మికులకు కనీస వేతనం కింద నెలకు రూ.15,500 చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు కోరారు. ఈమేరకు కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతనాలను బ్యాంక్ ఖాతా ద్వారా కాకుండా డ్వాక్రా గ్రూపుల ఆర్పీల ద్వారా ఇవ్వడం వల్ల వారు ప్రతినెలా రూ.500 కోత విధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వేతనాలు నెలనెల కాకుండా మూడు నెలలకు ఒకసారి చెల్లించడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు వాపోయారు.

సీపీఎస్ రద్దు చేయాలని నిరసన



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

కాశిబుగ్గ: ఉపాధ్యాయ, ఉద్యోగులు వ్యతిరేకిస్తున్న సీపీఎస్ విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈమేరకు శివనగర్ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం భోజన సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, ఖలీల్, తిరుపతి, లక్ష్మీనారాయణ, దేవరాజ్, సంపత్, రంగాచారి, కవిత, కాంతిరేఖ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



భోజనం రుచి చూస్తున్న ఉమారాణి, అధికారులు

విద్యారణ్యపురి: జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఉమారాణి, జిల్లా సివిల్ సప్‌లై మేనేజర్ మహేందర్, ఏసీఎస్‌ఓ కిష్టయ్య, డీటీ సత్యనారాయణ హనుమకొండలోని ప్రభుత్వ హైస్కూల్‌ను శుక్రవారం సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తొలుత పాఠశాలకు సరఫరా అయిన స్టోర్‌లో ఉన్న బియ్యాన్ని పరిశీలించారు. బియ్యంలో పోర్టిఫైడ్ రైస్ కలుపుతున్నారో లేదో పరిశీలించారు. పోర్టిఫైడ్ రైస్‌లో పోషకాలు అధికంగా ఉంటాయని వివరించారు. బియ్యంలో పురుగులు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని హెచ్‌ఎం రమేష్ బాబు, వంట కార్మికులకు సూచించారు.

విజయవంతంగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్



మాట్లాడుతున్న కిడ్నీ దాత ఉమాదేవి

హన్మకొండ చౌరస్తా: తెలంగాణలో హైదరాబాద్ తర్వాత మొదటిసారిగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తిచేసినట్లు ఏకశిల (మ్యాక్స్ కేర్) ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ తెలిపారు. హనుమకొండలోని 'కుడా' కార్యాలయం ఎదురుగా ఉన్న ఏకశిల హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. జిల్లాలోని రాయపర్తి గ్రామానికి చెందిన గాదె విజయ్‌కుమార్ ఏడేళ్లగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా నెఫ్రాలజిస్టులు డాక్టర్ ప్రవీణ్‌రెడ్డి, నవీన్‌కుమార్, డయాలసిస్ టెక్నికల్ మేనేజర్ రమేష్ సూచనలతో కిడ్నీ మార్పిడి చేసుకునేందుకు విజయ్‌కుమార్ నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తన కిడ్నీ ఇచ్చేందుకు అతని భార్య ఉమాదేవి ఒప్పుకోవడంతో ఆపరేషన్‌కు వైద్యులు ముందుకు వచ్చారు. యూరాలజిస్ట్ డాక్టర్లు జయరాంరెడ్డి, జగదీశ్వర్, రాంప్రసాద్‌రెడ్డి, శివకుమార్, నెఫ్రాలజిస్ట్ డాక్టర్లు ప్రవీణ్‌రెడ్డి, నవీన్ కుమార్, అనస్తీషియా రమేష్ వైద్య బృందం కిడ్నీ మార్పిడి ఆపరేషన్‌ను విజయవంతంగా చేసినట్లు డాక్టర్ రమేష్ వివరించారు.

ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ధ్యేయం



ఖిలా వరంగల్: పేదల ఆరోగ్య భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ నాయకులు పగడాల సతీష్, శ్రీరాం రాజేష్ తెలిపారు. వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లోని భూపేష్‌నగర్‌కు చెందిన బాషపాక విల్సన్ కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను బాధిత కుటుంబ సభ్యులు కలిసి వైద్య సహాయాన్ని కోరారు. ఈమేరకు మంత్రి స్పందించి విల్సన్ వైద్య చికిత్స కోసం రూ.45వేల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. మంత్రి ఆదేశాల మేరకు బాధితుడి భార్య కరుణకు శుక్రవారం ఎల్‌ఓసీ అందజేశారు.

క్రైం కార్నర్

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

హసన్‌పర్తి: స్నేహితుడి కోసం వచ్చిన ఓ యువకుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన సంఘటన హసన్‌పర్తి మండలం అన్నాసాగరంలో చోటు చేసుకుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ముషీరాబాద్ జిల్లా ఫరక్క మండలం ముంరాజ్‌పూర్‌కు చెందిన సాయిబూర్‌తో పాటు మరికొంత మంది భవన నిర్మాణ పనులు చేపట్టడానికి అన్నాసాగరం గ్రామానికి వచ్చారు. నాలుగు రోజుల క్రితం పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఎస్‌కే మహమూద్ (18) తన స్నేహితుడు సాయిబూర్‌ను చూడడానికి అన్నాసాగరానికి వచ్చి వాటర్ హీటర్‌ను ప్లగ్‌లో పెట్టే క్రమంలో ప్రమాదశాత్తు కరెంట్ షాక్‌కు గురై మృతిచెందాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

రైలునుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి..

కాశిబుగ్గ: చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు (12760) నుంచి ప్రమాదవశాత్తు జారిపడి ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చింతలపల్లి రైల్వేస్టేషన్ డౌన్ లూప్‌లైన్‌లో గురువారం రాత్రి చోటుచేసుకుంది. జీఆర్పీ ఎస్సై మొయినొద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం 30 – 35 ఏళ్ల వ్యక్తి మృతదేహాన్ని ఎంజీఎం ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచినట్లు వివరించారు. వివరాలకు వరంగల్ జీఆర్పీ స్టేషన్, 98661 67291, 87126 58585లో సంప్రదించాలన్నారు.

కాజీపేటలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు..

కాజీపేట: కాజీపేట రైల్వే జంక్షన్ ప్రాంతంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం మృతి చెందారు. సీఐ సుధాకర్ రెడ్డి కథనం ప్రకారం సుమారు 45 ఏళ్ల వయస్సు గల వ్యక్తులు వివిధ కారణాలతో మృతి చెందగా, వారి మృతదేహాలను ఎంజీఎం ఆస్పత్రిలోని మార్చురీకి తరలించినట్లు వివరించారు. వివరాలకు 87126 85122, 87126 50008 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఎదురెదురుగా రెండు కార్లు ఢీ

ఖిలా వరంగల్: రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరికి స్వల్పగాయాలైన సంఘటన వరంగల్ చింతల్ బ్రిడ్జిపై శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మిర్యాలగూడకు చెందిన ఫ్యూజన్ ఫైనాన్స్ మేనేజర్ గడ్డం విజయ్‌కుమార్ వరంగల్ బ్రాంచ్‌కు కారులో బయలుదేరారు. ఈక్రమంలో వరంగల్ చింతల్ బ్రిడ్జిపైకి రాగానే చింతల్ ప్రాంతానికి చెందిన మహ్మద్ అలీంపాషా కారు అదుపు తప్పి ఎదురుగా వస్తున్న విజయ్‌కుమార్ కారును ఢీకొట్టాడు. రెండు కార్లలోని బెలూన్స్ తెరుచుకోవడంతో వినయ్, రవి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. విజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

వాహనదారుడిపై కేసు నమోదు

ఖిలా వరంగల్: బైక్‌తో ఓ వ్యక్తిని ఢీకొట్టిన వాహన చోదకుడిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు. బాధితుడు రాసం కొమురయ్య కుమారుడు శ్రీధర్ ఫిర్యాదు మేరకు బత్తిని రాకేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు.

యువతి అదృశ్యం

ఖిలా వరంగల్: వరంగల్ ఎస్‌ఆర్‌ఆర్‌తోటకు చెందిన ఓ యువతి అదృశ్యమైనట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు. వరంగల్ ఎస్‌ఆర్‌ఆర్ తోటకు చెందిన పరదేశి హర్షణ (20) ఆంధ్ర బాలిక కళాశాలలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఈనెల 14న రోజున ఉదయం కళాశాలకు వెళ్తున్నానని బయటికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లలేదు. ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో యువత తల్లి పరదేశి రాధిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు.

యువకుడి అదృశ్యం

పడమరకోటకు చెందిన యువకుడు అదృశ్యమైనట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు. ఎస్‌ఎస్‌నగర్‌కు చెందిన మూల శ్రీనివాస్ (20) పోచమ్మమైదానం భారతి డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఉదయం కళాశాలకు వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి తిరిగి ఇంటికి వెళ్లలేదు. ఎంత వెతికినా అతని ఆచూకీ లభించకపోవడంతో మూల భిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

ఉరేసుకున్న వ్యక్తిని కాపాడిన 108 సిబ్బంది

కాజీపేట: వెంకటాద్రినగర్ కాలనీలో భార్యతో గొడవపడి ఉరేసుకుని ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని 108 సిబ్బంది కాపాడారు. కాలనీవాసుల కథనం ప్రకారం రామంచ శ్రీను అనే వ్యక్తి భార్య రాజ్యలక్ష్మితో చిన్న విషయానికి గొడవపడి మనస్తాపం చెంది ఇంట్లో ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి తాడును తప్పించి 108 సర్వీసుకు ఫోన్ చేయడంతో మెడికల్ టెక్నీషియన్ శివకుమార్, పైలట్ రాజసింగ్ సకాలంలో చేరుకుని శ్రీనుకు మెరుగైన చికిత్స అందిస్తూ ఎంజీఎంకు తరలించారు.